# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 204 సోమవారం 29 జనవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇస్తే

## ఎవరు కాదన్నారు



- బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తిన ప్రొఫెసర్ కోదండరాం
- తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాలేదన్న కోదండరాం
- ప్రభుత్వం కూలిపోతుంది అనడం సరికాదని బీఆర్ఎస్ కు హితవు
- పైసలతో ఏమైనా చేయగలమనే అహంకారం బీఆర్ఎస్ లో ఉందని విమర్శలు

# ఏం జరుగుతోంది?

- సీఎం రేవంత్‌తో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ..
- రాష్ట్రంలో మారుతున్న పొలిటికల్ సమీకరణాలు
- సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు బీఆర్ఎస్ నేతల క్యూ
- శనివారం కూడా సీఎం రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కలిశారు
- మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా సీఎం రేవంత్‌తో టచ్‌లో ఉన్నట్టు ప్రచారం



హైదరాబాద్:

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల వేళ రాజకీయంగా రసవత్తరంగా మారుతోంది. రాష్ట్రంలో పొలిటికల్ సమీకరణాలు మారుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. దీంతో, రాజకీయంగా చర్చ మొదలైంది. కాగా, తాజాగా రంగారెడ్డి జిల్లా పాలిటిక్స్ హాట్ టాపిక్‌గా మారాయి. నేడు సీఎం రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిశారు. ఈ క్రమంలో ప్రకాష్ గౌడ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి ప్రభుత్వ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆహ్వానించారు. ఇక, సీఎం రేవంత్‌తో ప్రకాష్ దాదాపు గంట పాటు చర్చించారు. దీంతో, రాష్ట్రంలో రాజకీయం -మిగతా3లో

నిర్మాణ రంగం చాలా వేగంగా

## అభివృద్ధి చెందుతున్నది



- నిర్మాణ రంగంలో గతంలో ఉన్న పెద్ద కంపెనీలు ఇప్పుడు కనిపించడం లేదు
- నిర్మాణ రంగానికి అన్ని విధాల సహకరిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




## నితీశ్ కుమార్ సరికొత్త రికార్డ్

- బీహార్ సీఎంగా నితీష్ ప్రమాణం
- ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- బీజేపీ నుంచి విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌదరి ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం
- జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ముగ్గురు, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు
- ఆర్‌జేడీ, కాంగ్రెస్‌తో 18 నెలల పాలనకు ముగింపు



## బిహార్ ప్రజలు నితీష్‌కు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తారు

- బీజేపీలోకి నితీష్.. ప్రశాంత్ కిషోర్ ఘాటు వ్యాఖ్యలు
- బిహార్ ప్రజలను ఫూల్స్ చేస్తు నితీష్ తెలివితక్కువ పనిచేశారు
- ప్రస్తుతం బీజేపీలో చేరిన నితీష్ 2025లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ పొత్తు ఉండదు
- లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్రంలో 20 సీట్లకు మించి గెలిచే అవకాశం లేదు
- బీహార్‌లో బీజేపీ ప్రభావం పెరుగుతోందని, అసెంబ్లీ ఎన్నికలలో పెద్ద పాత్ర పోషిస్తుంది



ఆశావహులెందరో?

వారికే బెర్తులు

మంత్రివర్గంలో కొత్తగా ఎవరికి పదవులు ఇవ్వాలో డిసైడ్ చేసేసిన కాంగ్రెస్ హైకమాండ్

ఇంతకీ ఎవరెవరికి రేవంత్ క్యాబినెట్‌లో బెర్త్‌లు కన్‌ఫాం అయ్యాయి?

ఇప్పటికే సామాజిక సమీకరణాలపై కసరత్తు చేసిన కాంగ్రెస్ అదిష్టానం

విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుంది

# ఎవరికి ఛాన్స్ దక్కెనో?

## క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

హైదరాబాద్

తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయిందా? విస్తరణ ఇప్పటికే ఆలస్యం అయిందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందా? మంత్రివర్గంలో కొత్తగా ఎవరికి పదవులు ఇవ్వాలో కాంగ్రెస్ హైకమాండ్ డిసైడ్ చేసేసిందా? ఇంతకీ ఎవరెవరికి రేవంత్ క్యాబినెట్‌లో బెర్త్‌లు కన్‌ఫాం అయ్యాయి? పదవుల కోసం పైరవీలు ఏ స్థాయిలో జరుగుతున్నాయి? -మిగతా3లో

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## చరిత్రాత్మక నిర్ణయం



- మహాలక్ష్మీ స్కీమ్, కొత్త బస్సులపై సజ్జనార్ కీలక ప్రకటన
- త్వరలోనే 2,375 కొత్త బస్సులు
- ఉచిత ప్రయాణం కారణంగా వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూడా మహిళలు కూర్చుంటున్నారు
- ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి.
- మహాలక్ష్మీ స్కీమ్ ద్వారా 12కోట్లకుపైగా మహిళలు బస్సుల్లో ప్రయాణం

హైదరాబాద్

తెలంగాణలో మహాలక్ష్మి స్కీమ్, కొత్త ఆర్టీసీ బస్సుల గురించి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 2,375 కొత్త బస్సులు తీసుకుంటున్నట్టు తెలిపారు. అలాగే, మహాలక్ష్మి స్కీమ్ ద్వారా 12కోట్లకుపైగా మహిళలు బస్సుల్లో ప్రయాణించినట్టు సజ్జనార్ చెప్పుకొచ్చారు. కాగా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఈరోజు నాంపల్లిలోని తెలుగు వర్సిటీలో బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ -మిగతా3లో

## అద్భుత కళాఖండం మోనాలిసా చిత్రపటంపై మరోసారి దాడి



- పారిస్‌లో బుల్లెట్ ప్రూఫ్ షోకేస్ లో ఉన్న మోనాలిసా చిత్రపటం
- ఫ్రాన్స్ లో పర్యావరణ ఉద్యమకారుల నిరసన
- మోనాలిసా చిత్రపటంపై సూప్ పోసిన నిరసనకారులు

# అంచనాలకు మించి...

- నో ట్యాక్స్ లిమిట్ రూ.8 లక్షలకు పెంపు..!?
- మధ్యంతర బడ్జెట్ అయినప్పటికీ సంపూర్ణ బడ్జెట్‌కు ఉన్నంత అంచనాలు
- ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంపు
- మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనాలు
- దీర్ఘకాలిక పన్నుల విధానం, వినియోగం, పొదుపును పెంపొందించే చర్యలు



# పక్షులు డైనోసార్ల వంశమా?

డైనోసార్లకు సంబంధించిన విషయాలను మనం వింటూనే ఉంటాం. డైనోసార్లు భూమిపై మనుగడసాగించిన అతిపెద్ద జంతువులనే విషయం మనకు తెలిసిందే. సుమారు ఆరున్నర బిలియన్ సంవత్సరాల క్రితం ఒక భారీ ఉల్క భూమిని తాకింది. ఫలితంగా డైనోసార్ల ఉనికి తుడిచిపెట్టుకుపోయింది. అయితే డైనోసార్ల వంశం ఇప్పటికీ భూమిపై ఇంకా సజీవంగా ఉందని తెలిస్తే ఎవరైనా ఆశ్యర్యపోతారు. ఇది వినడానికి వింతగా అనిపించినా ఇదే నిజం. పక్షులు డైనోసార్ల వంశం అని చెబుతారు. దీని వెనుకగల కారణమేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న పక్షులు డైనోసార్ల వంశానికి చెందినవని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దీనిని అనుసరించి చూస్తే డైనోసార్లు ప్రపంచం నుంచి పూర్తిగా అంతరించిపోలేదు. డైనోసార్లు, పక్షులు కలిసి జీవించడమే దీనికి కారణం. కొన్ని మిలియన్ల సంవత్సరాల క్రితం డైనోసార్లు అంతం అయ్యాయి. అయితే పక్షులు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాయి. అయితే శాస్త్రవేత్తలు దీనికి సంబంధించి ఎటువంటి ప్రామాణిక రుజువును ఇంకా అందించలేదు. దీనిని నిరూపించడానికి భిన్నమైన సిద్ధాంతాలను వెలిబుచ్చారు. డైనోసార్ల శరీర నిర్మాణం.. పక్షుల శరీర నిర్మాణాన్ని పోలివుంటుందని తెలిపారు. నాడు జరిగిన మహా విపత్తు నుంచి పక్షులు ఎలా బతికాయనేదానికి శాస్త్రవేత్తలు ఇంకా ఖచ్చితమైన కారణం కనుగొనలేదు.



అయితే గ్రహశకలం భూమిని ఢీకొన్న తర్వాత దంతాలు లేని పక్షులు మాత్రమే జీవించాయని వారు చెబుతున్నారు. దీనికి సరైన సిద్ధాంతం ఇంకా వెలువడలేదు. ఈ సిద్ధాంతాలను శాస్త్రవేత్తలు తమ పరిశోధనల నేపథ్యంలో వెల్లడించారు.

# అంచనాలకు మించి...

రానున్న కేంద్ర బడ్జెట్ 2024పై అంచనాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నది మధ్యంతర బడ్జెట్ అయినప్పటికీ సంపూర్ణ బడ్జెట్‌కు ఉన్నంత అంచనాలు ఈ సారి బడ్జెట్‌పై ఉన్నాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంపు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనాలు, దీర్ఘకాలిక పన్నుల విధానం, వినియోగం, పొదుపును పెంపొందించే చర్యలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు.

**రూ.8 లక్షల వరకూ నో ట్యాక్స్!**

ఇది మధ్యంతర బడ్జెట్ అయినప్పటికీ పూర్తి బడ్జెట్‌లో ఉండే లాంటి ప్రయోజనాలు కొన్ని ఈ బడ్జెట్‌లో ఆశించవచ్చని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ జాతీయ అధ్యక్షుడు నారాయణ్ జైన్ తెలిపారు. సెక్షన్ 87%ూ% కింద వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు కొంత రాయితీని



అందించవచ్చని, దీని కింద మొత్తం పన్ను మినహాయింపు పరిమితిని ఇప్పుడున్న రూ. 7 లక్షల నుంచి రూ. 8 లక్షలకు పెంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**సింగిల్ హైబ్రిడ్ స్కీమ్**

వ్యక్తిగత ఆదాయపు పన్ను విధింపునకు సంబంధించి కొన్ని మినహాయింపులను కలుపుకొని సరళీకృత "సింగిల్ హైబ్రిడ్ స్కీమ్"ని ఈ బడ్జెట్‌లో ప్రకటించవచ్చని బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్థిక వ్యవహారాలు, పన్నుల కమిటీ ఛైర్‌పర్సన్ వివేక్ జలాన్ అంచనా వేశారు.

**మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనాలు**

మహిళా పారిశ్రామికవేత్తలకు పన్ను సడలింపులు, పని చేసే తల్లులకు ఎక్కువ వేతనంతో కూడిన సెలవులు వంటి ప్రయోజనాలను ఈ బడ్జెట్‌లో ఆశించవచ్చని ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (కలకత్తా చాప్టర్) ఛైర్‌పర్సన్ రాధికా దాల్మియా చెబుతున్నారు. రాష్ట్రీయ స్వస్థ్య? బీమా యోజన భత్యం పెంపు, బాలికలకు విద్య ప్రయోజనాలను పెంచడం కీలకమైనని ఆమె పేర్కొన్నారు.

# బిహార్ ప్రజలు నితీష్‌కు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తారు

బిహార్ సీఎం పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేసి, మహాఘటబంధన్ కూటమిని వదులుకున్న కొన్ని గంటల తర్వాత రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తనదైన శైలిలో స్పందించారు. బిహార్ ప్రజలను ఫూల్స్ చేస్తు నితీష్ తెలివితక్కువ పనిచేశారని ప్రశాంత్ కిషోర్ అన్నారు. అంతేకాదు ప్రస్తుతం బీజేపీలో చేరిన నితీష్ 2025లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ పొత్తు ఉండదని జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్రంలో 20 సీట్లకు మించి గెలిచే అవకాశం లేదన్నారు. అంతేకాదు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ 20కి పైగా సీట్లు గెలిస్తే తన పని నుంచి రిటైర్మెంట్ తీసుకుంటానని రాసిపెట్టుకోవాలని ప్రశాంత్ కిషోర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బిహార్ ప్రజలు నితీష్‌కు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తారని అన్నారు ప్రశాంత్ కిషోర్. ఇలాంటి క్రమంలో నితీష్ మరో యూ టర్న్ తీసుకోక తప్పదని ప్రశాంత్ కిషోర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బీహార్‌లో 40 లోక్‌సభ స్థానాలు ఉండగా 2019 ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ కలిసి 39 సీట్లు గెలుచుకున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో



బీహార్‌లో సీట్లు కోల్పోవడం బీజేపీకి ఇష్టం లేదని, అందుకే నితీష్‌కుమార్‌ను తిరిగి ఎన్డీఏలోకి స్వాగతించిందని భావిస్తున్నారు.

**బీజేపీ ప్రభావం**


బీహార్‌లో బీజేపీ ప్రభావం పెరుగుతోందని, అసెంబ్లీ ఎన్నికలలో పెద్ద పాత్ర పోషిస్తుందని ప్రశాంత్ కిషోర్ విశ్వసిస్తున్నారు. ఆర్జేడీతో కలిసి వెళితే 2024లో తనకు వచ్చినన్ని లోక్‌సభ సీట్లు రావని నితీశ్ భయపడుతున్నట్లు కూడా చెప్పారు. చాలా మంది జేడీయూ ఎంపీలు ఆర్జేడీతో తెగతెంపులు చేసుకోవాలను కుంటున్నారని మళ్లీ ఎన్డీయేలోకి రావాలని నితీశ్‌పై ఒత్తిడి తెచ్చిన క్రమంలోనే ఇలా చేసి ఉండొచ్చని అన్నారు.

**నితీష్‌పై కాంగ్రెస్**

నితీష్ చర్యను 'ద్రోహం'గా అభివర్ణించిన కాంగ్రెస్, బీహార్ ప్రజలు ఆయనకు గుణపాఠం చెబుతారని తెలిపింది. నితీష్ కుమార్ రాజీనామా చేసినా ఆశ్చర్యం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ అన్నారు. ఆయన అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడు. గత కొన్నేళ్లుగా నిరంతరం ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అయితే ఆయన తన రాజకీయ రంగును మారుస్తూనే ఉన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రపై బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా కలత చెందుతున్నారని జైరాం రమేష్ అన్నారు. ప్రయాణం నుంచి దృష్టి మరల్చడానికి ఈ డ్రామా జరిగిందన్నారు. ద్రోహం చేయడంలో నితీష్ కుమార్ నిపుణుడని విమర్శించారు.

# నితీశ్ కుమార్ సరికొత్త రికార్డ్

**పట్నా:** బీహార్‌లో మరో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెర పడింది. ఎట్టకేలకు బీజేపీ మద్దతుతో తిరిగి ఎన్డీయేలోకి చేరిన నితీశ్ కుమార్ 9వ సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ), కాంగ్రెస్‌తో 18 నెలల పాలనకు ముగింపు పలికిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆయన మహాఘటబంధన్ కూటమి నుంచి వైదొలగి బీజేపీలో చేరారు. దీంతో ఆర్జేడీతో జేడీయూ బంధం తెగిపోయింది. అంతకు ముందు రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు లేఖ సమర్పించిన తర్వాత నితీష్ బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. బీహార్ ముఖ్యమంత్రిగా తొమ్మిదోసారి నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నితీష్ కుమార్‌తో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ప్రమాణం స్వీకారం చేయించారు. ఇక, తొమ్మిదోసారి సీఎంగా ప్రమాణం చేసి దేశంలోనే నితీష్ సరికొత్త రికార్డ్ క్రియేట్ చేశారు. అనంతరం, ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బీజేపీ నుంచి విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌదరి ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ముగ్గురు, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. కాగా, నితీష్ కుమార్ బీజేపీ మద్దతుతో



ప్రభుత్వం ఏర్పాటు చేశారు.

**సరిలేరు మీకెవ్వరు!**

బిహార్ రాజకీయాలను పక్కన పెట్టేస్తే.. జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ ఒక విషయంలో సరికొత్త రికార్డ్ నెలకొల్పారు. ఇప్పటికే 8సార్లు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన ఆయన.. ఇప్పుడు 9వ సారి సీఎం పీఠాన్ని అధిరోహించేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో.. మన దేశంలోనే ఎక్కువసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రాజకీయ నాయకుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. నితీష్ తొలిసారిగా 2000 ఏడాదిలో 7 రోజుల పాటు బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. అప్పటి నుంచి మొదలుకొని, ఇప్పుడు తొమ్మిదోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. విశేషం ఏమిటంటే.. సుదీర్ఘకాలం పాటు ముఖ్యమంత్రులుగా చెలామణి అయిన వారు కూడా ఈ విషయంలో వెనుకబడిపోయారు.

హిమాచల్ ప్రదేశ్ సీఎంగా వీరభద్ర సింగ్ ఆరు సార్లు ప్రమాణం చేశారు. 1983లో తొలిసారి సీఎం అయిన ఆయన.. 1985, 1993, 1998, 2003, 2012లో సీఎం బాధ్యతల్ని నిర్వర్తించారు. తమిళనాడు దివంగత నేత జయలలిత కూడా 6 సార్లు సీఎం అయ్యారు. 1991లో తొలిసారి సీఎం అయిన ఆమె.. 2001, 2002, 2011, 2015, 2016లో తమిళనాడు సీఎంగా వ్యవహరించారు. సిక్కింకు చెందిన పవన్ కుమార్ చామ్లింగ్ వరుసగా 5 సార్లు సీఎంగా కొనసాగారు. 1994లో తొలిసారి సీఎం కాగా.. 1999, 2004, 2009, 2014 వరకు వరుసగా ఎన్నికల్లో విజయం సాధించారు. పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం జ్యోతిబసు.. 1977 నుండి 2000 వరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. అయితే.. ఆయన కేవలం ఐదుసార్లు మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి గెగాంగ్ అపాంగ్ 5 సార్లు సీఎంగా ప్రమాణం చేశారు. 1980లో తొలిసారి సీఎం అయిన ఆయన.. 1985, 1990, 1995, 2004లో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఒడిశా ప్రస్తుత ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సైతం ఐదుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. తొలిసారి 2000లో సీఎం అయిన ఆయన.. అప్పటి నుంచి సీఎంగా కొనసాగుతూనే ఉన్నారు.

## అద్భుత కళాఖండం
## మోనాలిసా చిత్రపటంపై మరోసారి దాడి



ప్రఖ్యాత చిత్రకారుడు లియొనార్డో డావిన్సి కుంచె నుంచి ప్రాణం పోసుకున్న మోనాలిసా చిత్రపటం చరిత్రలో ఓ అద్భుత కళాఖండంగా నిలిచిపోయింది. ప్రస్తుతం మోనాలిసా చిత్రపటాన్ని పారిస్ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ తో తయారుచేసిన షోకేస్ లో ఉంచారు. అయితే, పారిస్ లో మోనాలిసా చిత్రపటం మరోసారి దాడికి గురైంది. ఫ్రాన్స్ లో వ్యవసాయ రంగ విధానాలను వ్యతిరేకిస్తున్న పర్యావరణ ఉద్యమకారులు మోనాలిసా చిత్రపటంపై సూప్ పోశారు. పారిస్ లో నిరసన చేపట్టిన పర్యావరణ ఉద్యమకారులు... మోనాలిసా చిత్రపటంపై సూప్ పోసిన తర్వాత... మీకు ఇలాంటి కళాఖండాలు ముఖ్యమా? ఆరోగ్యకరమైన, సుస్థిరమైన ఆహార వ్యవస్థ ముఖ్యమా? అంటూ నినాదాలు చేశారు. ఆందోళనకారులు రిపోస్టే అలిమెంటైర్ అనే ఫ్రెంచ్ సంస్థకు చెందినవారిగా గుర్తించారు. 16వ శతాబ్దానికి చెందిన మోనాలిసా చిత్రపటం ఇప్పటివరకు అనేక దాడులకు గురైంది. 1911లో ఈ వర్ణచిత్రం ఓ మ్యూజియం ఉద్యోగి చేతిలో చోరీకి గురైంది. 1950లో దీనిపై యాసిడ్ దాడి కూడా జరిగింది. అప్పటినుంచి దీన్ని బుల్లెట్ ప్రూఫ్ తో చేసి గ్లాస్ షోకేస్ లో ఉంచి ప్రదర్శిస్తున్నారు.

## కాలిఫోర్నియాలో బర్డ్ ఫ్లూ భయం..
## వేగంగా విస్తరిస్తున్న వ్యాధి

**కాలిఫోర్నియా :** అమెరికాలోని కాలిఫోర్నియాను బర్డ్ ఫ్లూ భయపెడుతోంది. ఏవియెన్ ఇన్‌ఫ్లూయెంజా అని పిలిచే ఈ వ్యాధి అక్కడి పక్షుల్లో శరవేగంగా వ్యాప్తి చెందుతోంది. దీంతో కాలిఫోర్నియా కోళ్ల పరిశ్రమ ఏకంగా లాక్‌డౌన్ ప్రకటించే పరిస్థితి ఏర్పడింది. అడవి పక్షులకు ఈ వ్యాధి సోకుతుండటంతో



అవి ఆకాశంలో ఎగురుతూనే ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాయి. అయితే ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి కేవలం పక్షులకేనా మనుషులకు, వారి పెంపుడు జంతువులకు కూడా వస్తుందా అనే విషయంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మనుషులకు ఈ వైరస్ సోకే అవకాశాలు తక్కువే ఉన్నప్పటికీ పక్షులతో దగ్గరగా మెలిగే వారికి గతంలో ఈ వ్యాధి సోకిన సందర్భాలున్నాయి. మనుషుల్లో హెచ్7ఎన్9,హెచ్5ఎన్1 వైరస్ రకాలు బర్డ్ ఫ్లూ వ్యాధికి కారణం అవుతాయి. సాధారణంగా పక్షుల లాలాజలం, వ్యర్థాల ద్వారా బర్డ్ ఫ్లూ వైరస్ బయటికి విడుదలవుతుంది. ఈ వైరస్ గాలిలో ఉన్నపుడు ఆ గాలిని మనుషులు పీల్చుకోవడం లేదా వైరస్ ఉన్న ప్రదేశాన్ని తాకి అవే చేతులతో కళ్లు, ముక్కు, నోరు తాకినపుడు వైరస్ మనుషుల శరీరాల్లోకి ప్రవేశిస్తుంది. బర్డ్ ఫ్లూ సోకిన కొందరిలో లక్షణాలు కనిపించకుండా కేవలం స్వల్ప అనారోగ్యం మాత్రమే ఉంటుంది. మరికొన్ని కేసుల్లో కళ్లు ఎరుపెక్కడం, జ్వరం, దగ్గు, ముక్కు కారడం, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, తల నొప్పి, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, అలసట, డయేరియా వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఒక్కోసారి వ్యాధి తీవ్రంగా ఉంటే మరణం సంభవించే అవకాశం ఉంటుంది. బర్డ్ ఫ్లూ సోకిన వారు లక్షణాలను గమనించి వెంటనే డాక్టర్‌ను సంప్రదించాల్సి ఉం?టుంది. వ్యాధి తీవ్రతను బట్టి హోమ్ లేదా హాస్పిటల్ ఐసోలేషన్‌లో ఉండాలి. శరీరంలో వైరస్ పూర్తిగా లేకుండా పోయిందని నిర్ధారించుకునేంత వరకు చికిత్స తీసుకుంటునే ఉండాలి.

## బిహార్‌లో ఇప్పుడే అసలైన ఆట మొదలైంది

**పట్నా:** బిహార్‌లోని మహా కూటమి నుంచి బయటకు వచ్చి సీఎంగా నితీష్ కుమార్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన బీజేపీ మద్దతుతో మరోసారి బిహార్ సీఎంగా ప్రమాణం స్వీకారం చేశారు. మహాకూటమిలో కీలక పార్టీ అయిన ఆర్జేడీ నేత, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ నితీష్ వ్యవహారంపై తొలిసారిగా స్పందించారు. బీజేపీ-జేడీ(యూ) కూటమి ఏర్పాటుపై తాను మాత్రమే బీజేపీకి శు



భాకాంక్షలు తెలుపగలనని అ?న్నారు. జేడీయూను బీజేపీ కూటమిలో కలుపుకున్నందుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌డీఏ కూటమిలో భాగంగా జేడీ(యూ) చీఫ్ నితీష్ కుమార్ మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ, బిహార్‌లో ఇప్పుడే అసలైన ఆట మొదలైందని అన్నారు. నితీష్ కుమార్ అలసిపోయారని.. ఆయన ఆధ్వర్యంలోని ప్రభుత్వ పాలనలో ఆర్జేడీ పార్టీ అన్ని రకాలకు సహకరించిందని గుర్తుచేశారు. నితీష్‌పై ప్రస్తుతం తాను వ్యక్తిగతమైన వ్యాఖ్యలు ఏం చేయనని అన్నారు. ప్రస్తుతం నితీష్ ఏం మాట్లాడుతున్నారో కూడా తెలియటం లేదని ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల్లో జేడీ(యూ) పూర్తిగా పట్టు కోల్పోవటం ఖాయమని అన్నారు. నితీష్ చేసిన పనికి బిహార్ ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని తెలిపారు. వారు(జేడీయూ) ఏం చేసినా బిహార్ ప్రజలు మాత్రం తమ వెంటే ఉంటారని తేజస్వీ తెలిపారు.

## 'నితీష్, బీజేపీకి బిహార్ ప్రజలు బుద్ధి చెబుతారు'

జేడీ(యూ) చీఫ్ నితీష్ కుమార్ మహాకుటమి నుంచి బయటకు వచ్చి సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన బీజేపీతో జట్టు కట్టి ఆదివారం మళ్లీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితీష్ నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున స్పందిస్తూ.. బిహార్‌లో



ఇటువంటి పరిస్థితి వస్తుందని.. జేడీ(యా) చీఫ్ నితీష్ కుమార్ మహాకూటమి నుంచి వైదొలుగుతారని ముందే ఊహించినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ జైరాం రమేష్ మాత్రం నితీష్.. బీజేపీలో చేరటం వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి నష్టం లేదని స్పష్టం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాల 'ఇండియా కూటమి'పై నితీష్ వైదొలటం ఎలాంటి ప్రభావాన్ని చూపదని అన్నారు. 2024 పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో బిహార్ ప్రజలు నితీష్ కుమార్, ఢిల్లీలో(బీజేపీ) వారికి ఖచ్చితంగా తమదైన శైలిలో బుద్ధి చెబుతారని తెలిపారు. నితీష్ కుమార్ వంటి పచ్చి రాజకీయ అవకాశవాదిని తానెప్పుడూ చూడలేదని తీవ్రంగా మండిపడ్డారు. అవకాశవాదంలో ఊసరవెల్లితోనే ఆయన పోటీ పడ్డారని ఎద్దేవా చేశారు. ఈ వ్యవహారం అంతా ప్రధాని మోదీ డైరెక్షన్‌లో నడుస్తోందని మండిపడ్డారు. ఇక.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర' సాధిస్తున్న విజయం పట్ల బీజేపీకి భయం కలుగుతోందని అన్నారు. అందుకే కూటమిని చీల్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇక.. నితీష్ కుమార్ నేడు సాయంత్రం 4 గంటలకు మరోసారి బిహార్ సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బీజేపీ మద్దతుతో సీఎం కానున్న నితీష్.. బీజేపీకి రెండు డిప్యూటీ సీఎం పదవులు , స్పీకర్ పదవిని కేటాయిస్తారని తెలుస్తోంది.


# ఎవరికి చాన్స్ దక్కెనో?

-మొదటి పేజి తరువాయి

అతి త్వరలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరగబోతోంది. ఇందుకోసం ముహూర్తం కూడా ఫిక్స్ అయినట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకునేలా, ఈ నెలాఖరులోగా క్యాబినెట్ విస్తరణ జరగబోతోంది. ఇప్పటికే సామాజిక సమీకరణాలపై కసరత్తు చేసిన కాంగ్రెస్ అదిష్టానం సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి చర్చించి నిర్ణయం తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుత క్యాబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుంది. ప్రస్తుత క్యాబినెట్ లో రెడ్డి సామాజిక వర్గం నుంచి నలుగురు, బీసీ, ఎస్సీ సామాజికవర్గాల నుంచి ఇద్దరు చొప్పున, ఎస్టీ, కమ్మ, వెలమ సామాజికవర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు క్యాబినెట్ విస్తరణలో ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్, ప్రేమ్ సాగర్‌రావు బెర్త్ ఆశిస్తున్నారు. ఇప్పటికే మాల సామాజిక వర్గం నుంచి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం, గడ్డం ప్రసాద్ కు స్పీకర్ పదవి వచ్చారు. అందువల్ల మాల కమ్యూనిటీకే చెందిన వివేక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించడం పట్ల కాంగ్రెస్ నేతలే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి వెలమ వర్గానికి చెందిన ప్రేమ్ సాగర్ రావు మంత్రి పదవి ఆశిస్తున్నా.. ఆయనకు పోటీగా ఉమ్మడి నిజామాబాద్ నుంచి మదన్ మోహన్ రావు కూడా పోటీ పడుతున్నారు. అయితే ఇప్పటికే వెలమ సామాజిక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావుకు మంత్రి వర్గంలో చోటు కల్పించడంతో ఈ ఇద్దరిలో ఒకరికైనా అవకాశం ఇస్తారో లేదో చూడాలి.

ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి రేసులో ఉండగా..ఉమ్మడి రంగారెడ్డి నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా ప్రయత్నిస్తున్నారు. అయితే రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో ఇప్పటికే సీఎంతో కలుపుకుని నలుగురు రెడ్డి వర్గం మంత్రులున్నారు. రెడ్డి వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి ఇస్తారని భావిస్తున్నా..సుదర్శన్‌రెడ్డి.. మల్‌రెడ్డిలో ఎవరికి ఇస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుత క్యాబినెట్‌లో బీసీ సామాజికవర్గాల్లో మున్నూరు కాపు, గౌడ్‌లకు ప్రాతినిధ్యం కల్పించారు. అందువల్ల ఇతర బీసీ వర్గాల్లో ప్రాబల్యం ఉన్న మరో కులానికి చెందిన నేతకు విస్తరణలో మంత్రివర్గంలో ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఆరుగురు బీసీ ఎమ్మెల్యేల్లో ఇద్దరు మంత్రులు, ఇద్దరు విప్‌లుగా పదవులు పొందారు. మరో ఇద్దరు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్.. రజకవర్గానికి చెందిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ల్లో ఒకరికి మంత్రి పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. ఆదివాసీల నుంచి సీతక్కకు ఇప్పటికే మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. విస్తరణలో ఎస్టీ లంబాడ నుంచి ఒకరికి అవకాశం దక్కబోతోంది. అందులో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు ఇస్తారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఒక మైనారిటీకి కచ్చితంగా అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. కానీ ప్రస్తుతం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గాని ఎమ్మెల్సీగా గాని ఒక్క మైనారిటీ నేత కూడా లేరు. దీంతో పలువురు మైనారిటీ నేతల పేర్లను కాంగ్రెస్ అదిష్టానం పరిశీలిస్తోంది. దీనికి తోడు గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేలు లేరు. ఇక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎవరినైనా ఆకర్షించి మంత్రి పదవి ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై కూడా కాంగ్రెస్ పార్టీలో చర్చ జరుగుతోంది.

ఇక మాదిగ సామాజిక వర్గ నేతలు కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు. మాదిగ వర్గం నేతకు పదవి ఇవ్వడం ద్వారా ఎస్సీ వర్గీకరణతో మాదిగ సామాజిక వర్గాన్ని తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్న బీజేపీని కౌంటర్ చేయొచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మాదిరిగా కాకుండా తన క్యాబినెట్లో సామాజిక న్యాయం పాటించేలా క్యాబినెట్ విస్తరణ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ ఆలోచన ఎంత మేరకు అమలవుతుందో చూడాలి.



# రేవంత్‌కు సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష

**మెదక్ :** రేవంత్ రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ ఆ పదవిని రేవంత్ కించపరిచేలా వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. జ్వరం వచ్చినా మెదక్ మీటింగ్ కదా అని ఓపిక చేసుకుని వచ్చానని ఆయన పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 6 చోట్ల మనమే గెలిచాం. స్వల్పఓట్ల తేడాతోనే పద్మమ్మ ఓడిపోయిందని తెలిపారు. ఏది జరిగినా మన మంచికే. ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు అర్థమైంది. బడ్జెట్ లేదని తెలిసినా కాంగ్రెస్ ప్రజలను ఆశపెట్టి మోసం చేసింది. కర్నాటకలో 5 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు దాటినా ఆ హామీలను అమలు చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచే సరిస్థితి లేదని అక్కడి ప్రజలు చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు.



**సగం మంది కాంగ్రెసోళ్లు జైల్లో ఉండేవారు..**

ఆరు నెలల దాటితే ఇక్కడ స్థానిక ఎన్నికలు వస్తాయని, అప్పుడు ప్రజలు మనల్ని వెతుక్కుని ఓటు వేస్తారని హరీశ్‌రావు తెలిపారు. ఉచిత కరెంట్ రావడం లేదు. మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయి. కరెంట్ మోటార్లను రిపేర్ చేసే వ్యాపారం పెరిగింది. జనరేటర్ల వ్యాపారం పెరిగింది. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదే. కాంగ్రెస్ ప్రచారంలో అబద్ధాలు, పాలనలో అసమర్థత కనిపిస్తున్నాయి. పాలించడం చేతగాక ప్రతిపక్షాలను వేధిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతుంటే అసహనంతో దాడులు చేస్తున్నారు. కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. మేం కేసులు పెట్టివుంటే సగం మంది కాంగ్రెస్ వాళ్లు జైళ్లలో ఉండేవారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**చిత్తశుద్ధి నిరూపించుకోవాలి..**

రైతుబంధు రూ. 15 వేలకు పెంచలేదు.. పదివేలు కూడా సరిగ్గా రావడం లేదు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయలేదు. పింఛన్ రూ. 4 వేలు పెరగలేదు. వడ్లకు బోనస్ పెరగలేదు. అక్కాచెల్లెళ్లకు రూ. 2500 రాలేదు. అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా పింఛన్ పెంచలేదు. పింఛన్ పెంచడానికి ఏ ప్రక్రియ కూడా అవసరం లేకపోయినా ఎందుకు పెంచడం లేదు? వంద రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే ప్రజలు కర్రు కాల్చి వాతపెడతారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేయకుండా పార్లమెంటు ఎన్నికలకు వెళ్తే ప్రజలు ఓటు వేయరు. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకుని చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

**ఇదేనా అభివృద్ధి..?**

మేం ఎన్నికల మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా అమలుచేశాం.. కాళేశ్వరం నీళ్లు తెచ్చి రైతుల కాళ్ళు కడిగాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీళ్లు, 11 లక్షలమంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, రైతు బంధు హామీలను ఎన్నికల్లో ఇవ్వకపోయినా అమలు చేశాం. కరోనా కష్ట సమయంలో సైతం ప్రభుత్వం దగ్గర పైసల్లేకపోయినా బిల్లులు, ఎమ్మెల్యల జీతాలు ఆపి రైతుంబంధు ఇచ్చాం. ఇప్పుడు ఏ సమస్యా లేకపోయినా కాంగ్రెస్ ఎందుకు ఇవ్వడం లేదు? రేవంత్ పాలనను కేసీఆర్ పాలనతో పోల్చి చర్చలు పెట్టండి. కాంగ్రెస్ దళితబంధు పక్కన పెట్టింది. గొల్లకుర్మలకు గొర్రెలు ఇవ్వడం లేదు. రూ. 2 లక్షల సాయం కూడా అందలేదు. కేసీఆర్ ప్రారంభించిన పనులను అడ్డుకుంటు న్నారు. వచ్చిన నిధులను వెనక్కి పంపుతున్నారు. ఇదేనా అభివృద్ధి? అని హరీశ్‌రావు నిలదీశారు.

**భవిష్యత్ మనదే..**

భవిష్యత్ మనదే.. పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మెదక్‌లో భారీగా ఓట్లు వేయిద్దాం అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పద్మమ్మ ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మనం చేసిన మంచి పనులను ప్రచారం చేసుకోలేకపోయాం. కాంగ్రెస్ హామీలపై చర్చ పెట్టాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేదాక ప్రభుత్వం మెడలు వంచుతాం. అసెంబ్లీలో ప్రజల పక్షాన కొట్లాడుతాం. కార్యకర్తలు అధైర్యపడొద్దు. పార్టీ మీకు అండగా ఉంటుంది. చీకటి తర్వాత వెలుగు వస్తుంది. ఓటమి తర్వాత గెలుపు దక్కుతుంది. మెదక్‌లో గులాబీ జెండా ఎగరేస్తాం అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఏం జరుగుతోంది?


-మొదటి పేజి తరువాయి

మరోసారి హీటెక్కింది. ఇదిలా ఉండగా.. శనివారం కూడా సీఎం రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కలిశారు. మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా సీఎం రేవంత్‌తో టచ్‌లో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇక, ఇటీవలే మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా రేవంత్‌ను కలిశారు. వీరి భేటీపై పెద్ద చర్చ జరగడంతో నలుగురు ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్ పెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. తాము కేవలం అభివృద్ధిపై చర్చించేందుకే సీఎం రేవంత్‌ను కలిసినట్టు క్లారిటీ ఇచ్చారు.

అయితే, బీఆర్ఎస్ నేతలు వరుస పెట్టి సీఎం రేవంత్‌ను కలుస్తున్న నేపథ్యంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల నాటికి రాష్ట్రంలో మరిన్ని వలసలు ఉండవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు.. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. అనేక మంది విపక్ష ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు బీఆర్ఎస్‌ను టెన్షన్ పెడుతున్నట్టు సమాచారం.

**సీఎంను కలిస్తే తప్పేంటి..? కాంగ్రెస్‌లో చేరికపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ క్లారిటీ**

రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆదివారం భేటీ అయ్యారు.సీఎంను కలవడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతుంది.పార్టీ మార్పుపై క్లారిటీ ఇచ్చారు.తాను పార్టీ మారటంలేదని.. మర్యాదపూర్వకంగానే భేటీ అయినట్టు స్పష్టం చేశారు.దీంతో పార్టీ మారుతున్నారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్లారిటీ ఇచ్చారు.తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అని అన్నారు. తాను..రాజేంద్రనగర్ నియోజవర్గంలోని శంషాబాద్ మండలం కొత్వాల్ గూడ,బహదూర్ గూడా, ఘన్‌సేమియాగూడ గ్రామాల్లోని భూసమస్యలకు పరిష్కారం చూపాలని,అలాగే అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ చెప్పుకొచ్చారు.తన విన్నపాలకు..సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.అంతేగాని తాను సీఎం రేవంత్ రెడ్డి తో కలవడం ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని తేల్చి చెప్పారు.మరి..అందులో ఎంతవరకు నిజమనేది తెలియాల్సి ఉంది.



## ‘ప్రజాభవన్’ దగ్గర కారు బీభత్సం కేసులో పోలీసుల అదుపులోకి బోధన్ సీఐ ప్రేమ్ కుమార్

**బోధన్‌లో అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలింపు**

**పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావుతో ప్రేమ్ కుమార్ మాట్లాడిన కాల్ రికార్డును ఇప్పటికే స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**డిసెంబర్ 23న ప్రజాభవన్ దగ్గర కారుతో బారికేడ్లను బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు సాహిల్**

హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్ దగ్గర కారుతో బీభత్సం కేసులో పోలీసు విచారణ కొనసాగుతోంది. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ ప్రమేయం ఉన్న ఈ కేసులో తాజాగా మరో ఇద్దరిని పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాహిల్‌ను తప్పించేందుకు ప్రయత్నించిన బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, షకీల్ అనుచరుడు అబ్దుల్ వాసేను అదుపులోకి తీసుకొచ్చారు. బోధన్‌లో అదుపులోకి తీసుకుని ఆదివారం ఉదయం హైదరాబాద్ తరలించారు. పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావుతో బోధన్ సీఐ ప్రేమ్ కుమార్ మాట్లాడిన కాల్ రికార్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా డిసెంబర్ 23న అర్ధరాత్రి తర్వాత సాహిల్ అతివేగంతో కారు నడిపాడు. ప్రజాభవన్ ముందు ఉన్న ట్రాఫిక్ బారికేడ్లను కారుతో ఢీకొట్టాడు. అయితే తన డ్రైవర్ ఈ ప్రమాదానికి కారణమని చిత్రీకరించే ప్రయత్నం చేశారు. సాహిల్ స్థానంలో డ్రైవర్‌ను పెట్టి దుబాయ్ పరారైన విషయం తెలిసిందే. అయితే సాహిల్‌ను తప్పించేందుకు ప్రయత్నాలు జరిగాయి.

## ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ నేత మల్లు రవి

**డప్పు వాయిద్యాలతో తెలంగాణ భవన్‌లోకి ఆహ్వానం**

**సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని వ్యాఖ్య**

**ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా అవకాశమిచ్చిన ఏఐసీసీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్**



కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయనకు ఘనస్వాగతం లభించింది. డప్పు వాయిద్యాలతో ఆహ్వానం పలికారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ పనులు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయకర్తగా ఆయన వ్యవహరించనున్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ఏఐసీసీ పెద్దలకు మల్లు రవి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవిని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన విషయం తెలిసిందే. సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మల్లు రవి అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన 15 అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విన్నవించారని ప్రస్తావించారు. రాష్ట్రానికి చెందిన పలు అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చరిత్రాత్మక నిర్ణయం

-మొదటి పేజి తరువాయి



లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చరిత్రాత్మక నిర్ణయం. తెలంగాణలో 45 రోజుల్లో 12కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేశారని అన్నారు. ఇదే సమయంలో సజ్జనార్..‘ఉచిత ప్రయాణం కారణంగా వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూడా మహిళలు కూర్చుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి. త్వరలో 2,375 కొత్త బస్సులు తీసుకుంటున్నాం. అప్పుడు కొంత వెసులుబాటు కలుగుతుంది. అవసరమైతే వికలాంగుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసే విధంగా ఆర్టీసీ యాజమాన్యం ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది. అనౌన్స్‌మెంట్, ఎంక్వయిరీ రూమ్ ఉద్యోగాల్లో అంధులకు అవకాశం కల్పిస్తాం’ అని వ్యాఖ్యలు చేశారు.

## నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇస్తే ఎవరు కాదన్నారు



తెలంగాణ విపక్షం బీఆర్ఎస్ పార్టీపై టీజేఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ధ్వజమెత్తారు. ఓ బాధ్యత గల ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వకుండా, శాపనార్థాలు పెట్టడం సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాలేదు... నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇస్తే ఎవరు కాదన్నారు... అంతేగానీ, త్వరలో ప్రభుత్వం కూలిపోతుంది, పడిపోతుంది అనడం సరికాదు అని ప్రొఫెసర్ కోదండరాం హితవు పలికారు. గత పాలకులు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని వ్యాఖ్యానించారు. పైసలతో ఏమైనా చేయగలమనే అహంభావం బీఆర్ఎస్ లో ఉందని విమర్శించారు.

## రోడ్డు విస్తరణ కోసం ఇంటిని కూల్చేసిన ఎమ్మెల్యే

**కామారెడ్డి టౌన్:** అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ, ప్రస్తుత సీఎంలను ఓడించి జెయింట్ కిల్లర్‌గా పేరు తెచ్చుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మళ్లీ సంచలనంగా మారారు. కామారెడ్డి పట్టణాభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరుణ కోసం ఎమ్మెల్యే తన సొంత ఇంటినే త్యాగం చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. తాతల కాలం నాటి ఆ ఇంట్లోనే నివసించే ఆయన అందులోనే పుట్టి పెరిగారు. అడ్లూర్ రోడ్‌లో గల తన ఇంటి ముందు ఆర్ అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో చర్చించిన అనంతరం జేసీబీలతో కూల్చివేయించారు. సుమారు వెయ్యిగజాల ఆ ఇంటిస్థలాన్ని మున్సిపల్ అధికారులకు అప్పగించారు. పట్టణ అభివృద్ధి, రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని, ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇబ్బందులు పెట్టాలనే ఉద్దేశం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముందుగా తన ఇంటిని కూల్చేసి అభివృద్ధికి సహకరించానని, ఇలాగే ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం త్వరలోనే రోడ్లన్నీ విస్తరించనున్నట్లు తెలిపారు.

## నిర్మాణ రంగం చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నది


**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో నిర్మాణ రంగం చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో 31వ బిల్డర్స్ అసోసియేషన్ కన్వెన్షన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిర్మాణ రంగంలో గతంలో ఉన్న పెద్ద కంపెనీలు ఇప్పుడు కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిమ్మల్ని కాంట్రాక్టర్లుగా చూడట్లేదని, వెల్తె క్రియేటర్లుగా చూస్తున్నామని చెప్పారు. నిర్మాణ రంగానికి అన్ని విధాల సహకరిస్తామిన డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ఎన్నికలముందే ముక్కలుగా కూటమి..

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ఈసారి ఎలాగైనా గద్దె దింపాలన్న ఏకైక లక్ష్యంతో ఏర్పడిన ఇండియా కూటమి.. ఎన్నికలు రాకముందే ముక్కలుగా విడిపోతోంది. ఇప్పటికే ఆప్, తృణముల్ కాంగ్రెస్ పార్టీలు ఇండియా కూటమి నుంచి బయటికి రాగా.. తాజాగా ఆ జాబితాలో జేడీయూ కూడా చేరింది. బిహార్‌లో అధికారంలో ఉన్న ఆర్జేడీ, జేడీయూ కూటమిలో తాజాగా నెలకొన్న పరిణామాలు.. అటు బిహార్ రాజకీయాలనే కాకుండా దేశ రాజకీయాలపైనా ప్రభావం చూపుతున్నాయి. జాతీయ రాజకీయాలలో భారతీయ జనతా పార్టీని ఓడించడం, కేంద్రంలో మోడీ లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అనే సింగిల్ పాయింట్ ఎజెండాతో రూపుదిద్దుకున్న ఇండియా కూటమి కి ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది.ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడనే లేదు. సీట్ల సర్దుబాటుకు సంబంధించిన ప్రాథమిక చర్చలు కూడా జరగలేదు. ఆ రకంగా వ్యవహారాలు ఒక కొలిక్కి రానేలేదు. అంతలోనే కూటమి ఐక్యతకు గండి పడింది. పశ్చిమబెంగాల్ నుంచి పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా మాత్రమే పోటీచేయనున్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించడమే ఇందుకు నిదర్శనం.ఇం.డి.యా. కూటమిలో అత్యంత కీలక పార్టీల్లో తృణమూల్ కాంగ్రెస్ కూడా ఉంటుంది. అదే సమయంలో ఆ కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని పదవిని ఆశిస్తున్న వారిలో మమతా దీదీ కూడా ముందు వరుసలోనే ఉంటారు. అయితే కూటమి ఐక్యత ను పణంగా పెట్టి అయినా.. తన సొంత పార్టీకి మెజారిటీ సీట్లు దక్కించుకునే విషయంలో మాత్రం ఆమె ఏమాత్రం రాజీపడడం లేదు.ఇండియా కూటమిలో కీలక నేతగా ఉన్న నితీశ్ కుమార్ ఇప్పుడు ఏం చేస్తారు అన్నది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. మరోసారి బీజేపీతో చేరి.. ఇండియా కూటమికి బై బై చెబుతారనే వార్తలు వస్తున్నాయి.ఎప్పుడు ఏ కూటమితో జట్టు కడతారో.. ఎప్పుడు ఏ కూటమికి గుడ్ బై చెప్తారో చెప్పలేని నితీశ్ కుమార్ ప్రస్తుతం ఇండియా కూటమిని కాదని.. బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే అడపాదడపా నితీశ్ కుమార్ బీజేపీతో పొత్తు పెట్టుకుంటారని వార్తలు వచ్చినప్పటికీ ఆయన వాటిని ఖండించారు. అయితే ఇటీవల ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, అనుసరిస్తున్న విధానాలు.. బీజేపీతో తిరిగి దోస్తీ చేసేలా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పటికే సమాజ్‌వాదీ, ఆప్, తృణముల్ కాంగ్రెస్ ఇచ్చిన షాక్ నుంచి తేరుకోని ఇండియా కూటమికి.. జేడీయూ రూపంలో మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలేలా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి భవితవ్యంపై ప్రశ్నార్థకం కానుందనే వార్తలు వస్తున్నాయి. 5 రాష్ట్రాల ఎన్నికలకు ముందు ఇండియా కూటమి పరిస్థితి బాగానే ఉన్నా ఆ తర్వాతే అసలు సమస్యలు మొదలయ్యాయి. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో సమాజ్‌వాదీ అడిగిన స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఇవ్వకపోవడంతో అఖిలేష్ యాదవ్.. ఇండియా కూటమికి దూరంగా ఉంటున్నారు. ఇక 5 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన తర్వాత.. కాంగ్రెస్ అంటే మిగితా పార్టీలు లెక్కచేయకపోవడం ప్రారంభమైంది. ఇందులో భాగంగానే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ కారణంగానే ఇండియా కూటమి నుంచి బయటికి వచ్చింది. 42 సీట్లున్న పశ్చిమ బెంగాల్ లో కాంగ్రెసు పార్టీకి కేవలం రెండు సీట్లు మాత్రమే ఇస్తాం అని ప్రకటించడం, కాంగ్రెస్ పార్టీని హేళన చేస్తూ మాట్లాడడం ఆమె వైఖరికి నిదర్శనంగా కనిపిస్తోంది. పశ్చిమ బెంగాల్ లోకి అడుగుపెట్టిన రాహుల్ న్యాయ్ యాత్రను కూడా ఆమె చులకన చేసి మాట్లాడుతున్నారు.మమతా దీదీ ఏకపక్ష పెత్తందారీ ధోరణులు ఇండియా కూటమిని దెబ్బతీసేలాగానే కనిపిస్తున్నాయి. 42 సీట్లున్న వెస్ట్ బెంగాల్ లో కాంగ్రెసు పార్టీకి కేవలం రెండే సీట్లు కేటాయిస్తామని అనడం ఆమె అహంకారానికి నిదర్శనంగా ఆ పార్టీ వ్యాఖ్యానిస్తోంది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నాలుగు సీట్లు గెలుచుకుంది. 2019లు వారి గెలుపు రెండు సీట్లకే పరిమితమైంది. వారి బలం ఉన్నది రెడు సీట్లే గనుక.. ఆ రెండు మాత్రమే కేటాయిస్తాం అనేది మమతా ప్రతిపాదన. అలాగని ఆమె పార్టీ మిగిలిన 40 సీట్లలో విజయం సాధించిందేమో అనుకుంటే పొరబాటే.2014 ఎన్నికల్లో 34 సీట్లు కలిగిఉన్న తృణమూల్ బలం, 2019 ఎన్నికల్లో కేవలం 22 కు పడిపోయింది. 2014లో కేవలం 2 సీట్లు కలిగిఉన్న భారతీయ జనతా పార్టీ 2019 ఎన్నికల్లో 18 స్థానాలకు ఎగబాకింది. తమకు ప్రస్తుతానికి 22 సీట్లే ఉన్నప్పటికీ.. మొత్తం 40 కోరుకుంటూ, కాంగ్రెసుకు మాత్రం సిటింగ్ 2 సీట్లు చాలని మమతా భావించడం ఐక్యతకు గొడ్డలిపెట్టుగా మారుతోంది.ఆమె అహంకారాన్ని ధిక్కరించి.. ఒంటరిగా పోటీచేసి నెగ్గడం ఎలాగో తమకు తెలుసునని కాంగ్రెసు పార్టీ ప్రకటించింది. బహుశా వామపక్షాలతో వారి ఐక్యత అక్కడ కూడా కొనసాగవచ్చు. ఇలా కీలక కూటమి పార్టీలు విడివిడిగా పోటీచేస్తే.. బిజెపి ఖచ్చితంగా ఎడ్వాంటేజీ సొంతం చేసుకుంటుంది.లోక్‌సభ ఎన్నికల్లో తాము ఒంటరిగానే బరిలోకి దిగుతామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తేల్చి చెప్పారు.ఇటీవలె తృణముల్ కాంగ్రెస్ పార్టీ కూడా.. బెంగాల్ లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ప్రకటన చేశారు. మరోవైపు.. కేరళలో సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు పడటం లేదు. ఈ క్రమంలోనే నితీశ్ కుమార్ కూడా కూటమి నుంచి బయటికి వచ్చేస్తే.. లోక్‌సభ ఎన్నికలకు ముందే ఇండియా కూటమి పని అయిపోతుంది అనే భావనలు వెల్లువెత్తుతున్నాయి.

# దళిత సాహిత్యోద్యమ రథసారథి



పత్రికా పాఠకులకు సుపరిచితులు డాక్టర్ ఎండ్లూరి సుధాకర్. జీవితాంతం నిజాయితీ బాట లోనే నడిచారు. నిబద్ధతకు మారుపేరు గా నిలిచారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం మూర్తీభవించిన వ్యక్తిత్వం సుధాకర్ కే సొంతం.ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 న నిజామాబాద్ లోని పాముల బస్తిలో తన అమ్మమ్మ గారి ఇంట్లో జన్మించారు. కేంద్ర సాహిత్య అకాడమీ జ్యూరీ సభ్యులు, తెలుగు సలహా మండలి సభ్య లు, తెలుగు అకాడమీ సభ్య లు, ప్రసిద్ధ హిందీ, ఉర్దూ పద్యాల, లఘు చిత్రాల అనువాదకులు. హైదరాబాద్ విశ్వ విద్యా లయం తెలుగు విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేశారు. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 లో నిజామాబాద్ లోని పాముల బస్తిలో దేవయ్య, శాంతా బాయిలకు ప్రథమ సంతానంగా జన్మించారు. హైదరాబాద్ వీధి బడిలో ప్రారంభమైన చదువు విశ్వవిద్యాలయం వరకు హైదరా బాద్ లోనే సాగింది. నల్లకుంట ప్రాచ్య కళాశాలలో ఓరియంటల్ విద్య, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం .ఏ . ఎం.ఫిల్, పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం లో పిహెచ్ .డి చేసారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి విశ్వవిద్యా లయ ఆచార్య స్థాయికి చేరు కున్నారు. 1985 నుంచి 1990 వరకు సికింద్రాబాద్ లోని వెస్లీ బాయ్స్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గా ఉద్యోగం చేసారు.1990 అక్టోబరు 6 వ తేది నుంచి వివిధ పదవుల్ని నిర్వ హించారు. 2004 సం.నుంచి 2011 సం.వరకు తెలుగు విశ్వ విద్యాలయం ప్రచు రించే 'వాఙ్మయి' సాహిత్య పత్రికకి సహాయ సంపాదకుడిగా, సంపాదకుడిగా వ్యవహరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసోసి యేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా ఆధునిక శాఖాధిపతిగా, (1994 నుంచి 2012 వరకు) పదవుల్ని నిర్వహించారు. 2009, సెప్టెంబరు 5వ తేదీ నుంచి రాజమండ్రి సాహి త్య పీఠానికి ఆచార్యులుగా, డీన్ గా బాధ్యతలు నిర్వహించారు.

జూలై 2002లో అమెరికా తెలుగు అసోసియేషన్‌లో జరిగిన పలు సాహిత్య సభల్లో ప్రసంగించారు. 2011, డిసెంబర్ 8,9,10 తేదీలలో మారిషస్ లో ప్రపంచ తెలుగు సదస్సులో పాల్గొన్నారు. మే 2017లో అమెరికాలోని న్యూజెర్సీ సిటీలో సిలికాన్ ఆంధ్రా ద్వారా మనబడి కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. తెలుగు దళిత కవిత్వంలో తనదైన ముద్ర వేసుకున్న ఎండ్లూరి...వర్తమానం, కొత్త గబ్బిలం, నా అక్షరమే నా ఆయుధం, మల్లెమొగ్గల గొడుగు, నల్లద్రాక్ష పందిరి, వర్గీకరణీయం, గోసంగి, కథానాయకుడు జాషువా, తెలి వెన్నెల, తదితర రచనలు గావించి, తెలుగు సాహితీ క్షేత్రంలో తమదైన స్థానాన్ని పదిల పరచు కొన్నారు. నేటికి ఆయనను అనుకరిస్తూ, అనుసరిస్తూ ఆయన బాటలో పయనిస్తున్న వారు ఎందరో కవులు ఉన్నారంటే ఆయన ప్రభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాటి కవుల పట్ల సహృదయతే తప్ప అసూయ ఎరగని వ్యక్తిత్వం, ఎంత ఎత్తు ఎదిగినా అతి సామాన్య జీవితం గడపడం లాంటి ప్రత్యేకతలు ఆయనకే చెందుతాయని ఆయన తో పరిచయమున్న వారు చెపుతారు. గుర్రం జాషువా అనంతరం అంతటి విశాల హృదయం, భావుకత లాంటి బహుముఖీన ప్రజ్ఞ సుధాకర్ లోనే కనబడుతుంది అంటే అతిశయోక్తి కాదు. దళిత సాహితీ రథసారథి ఎండ్లూరి సహ దర్మచారిణి దివంగత హేమలత, రచయిత్రి సామాజిక సేవకురాలు కాగా, వారి కూతురు ఎండ్లూరి మానస కథా రచయిత్రి, ఆమె రాసిన కథా సంపుటి "మిళిద" కు 2020 సం.పు కేంద్ర సాహిత్య యువ పురస్కారం లభించడం విశేషం. లలిత కళా పరిషత్ పురస్కారం, నల్గొండ, శ్లిష్టల వెంకటల్లు దీక్షితులు స్మారక సాంస్కృతిక సాహితీ కళా సమితి , యల మంచిలి, ఫ్రీవర్స్ ఫ్రంట్, ఉదయ భారతి జాతీయ అవార్డు, భువనే శ్వర్, కవికోకిల జాషువా, తిలక్ అవార్డు, బెంగళూరు, గరిక పాటి సాహిత్య పురస్కారం కాకినాడ, సమతా రచయితల పురస్కారం అమలాపురం, రాజ మండ్రి ప్రతిభాపురస్కార్, రాజ మండ్రి, జాసిస్ అవార్డు, రాజ మండ్రి, మ్యాన్ ఆఫ్ ది ఇయర్, రాజమండ్రి, తెలుగు విశ్వ విద్యాలయం ధర్మనిధి పురస్కారం, బి.ఎస్. రాములు కథా పురస్కారం, ఎన్.జి. రంగాసెంటరీ అవార్డు, డెట్రాయిట్ తెలుగు అసో సియేషన్ సిల్వర్ జూబ్లీ అవార్డు, అమెరికా తెలుగు అసోసియేషన్ ఆటా, డల్లాస్ , సినారె పురస్కారం – కరీంనగర్ , నేదురుమల్లి జనార్ధన రెడ్డి ట్రస్ట్ ప్రకాశం, నెల్లూరు, సహృ దయ సాహితీ పురస్కారం, వరంగ ల్, కొండెపూడి శ్రీనివాసరావు కవితా పురస్కారం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ అధికారభాషా సంఘ పుర స్కారం, ఆంధ్రప్రదేశ్ ఉగాది విశిష్ట సాహిత్య పురస్కారం, గాదె పల్లి కుక్కుటేశ్వరరావు స్మారక పురస్కా రం, అద్దంకి, తపన ఫౌండేషన్ అవార్డు రాజమండ్రి, ప్రతిభా వంతులైన విశ్వవిద్యాలయ ఉపా ధ్యాయులకు రాష్ట్ర అవార్డు, కవి జాషువా సాహిత్య ఆం.ప్ర. ప్రభుత్వ అవార్డు, రాజహంస కృష్ణ శాస్త్రి కవితా పురస్కారం, పిఠా పురం, ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్ట్ ద్వారా ఎన్టీఆర్ ప్రతిభా పుర స్కారం, యువకళా వాహిని ద్వారా డాక్టర్ జి ఎన్ రెడ్డి మెమోరియల్ అవార్డు, అరుణ్ సాగర్ ట్రస్ట్ ద్వారా కవి అరుణ్ సాగర్ మెమోరియల్ అవార్డు, లెక్క లేనన్ని అందు కున్నారు. 28 జనవరి 2022 (శుక్రవారం) తెల్లవారు జామున హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. 63వ పుట్టిన రోజు తర్వాత వారం రోజుల కే ఈ లోకాన్ని వదిలి వెళతారని ఎవరూ హిస్తారు. సుధాకర్ ఆకస్మిక అకాల మరణం ఆధునిక తెలుగు సాహిత్యానికి తీరని లోటు.

# హైద్రాబాదు స్టేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు 29 జనవరి 1938న నిర్ణయం

బ్రిటిషండియాలో వెలిగిన చైతన్యజ్యాల నిజాం రాజ్యపు హద్దులను దాటి ప్రజల్లో ప్రవేశించించింది ప్రజల రాజ్యములో తొలి రోజకీయ పార్టీ హైద్రాబాదు స్టేట్ కాంగ్రెస్ స్థాపనకు ప్రయత్నాలు జరిగాయి. 29 జనవరి 1938 నాడు హైద్రాబాదు స్టేట్ కాంగ్రెస్ ఏర్పాటు చేయాలనే నిర్ణయం జరిగింది. ఒక తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసి, సభ్యులను చేర్పించడం వంటి ప్రాథమిక కార్యక్రమం అప్పగించారు. తత్కాలిక కమిటీవారు. మతాలతో సంబంధం లేని – రాజకీయ పార్టీ ఆవశ్యకతను వివరిస్తూ ఒక అప్పీలు విడుదల చేశారు. అందులో నవాబు ఆగ్రహానికి గురికాకుండే పదజాలాన్ని ఉపయోగించారు. నిజాం ప్రభువులకు విశ్వాస పాత్రులం అనే శపథం చేశారు. మతాలతో సంబంధం లేదని ఘంటాపథంగా చెప్పారు. తమ పార్టీకి రాజ్యానికి బయటి పార్టీతోనూ సంబంధం లేదని ప్రకటించారు. తాత్కాలిక కమిటి అప్పీలు అద్భుతంగా పని చేసింది. ఎంతో కాలంగానో ఇలాంటి విన్నపానికి ఎదురు చూస్తున్నట్లు ప్రజలు ప్రతిస్పందించారు. ఒక్క నెలలో స్వచ్ఛందంగా 1200 మంది సభ్యులు అయ్యారు. దుష్ట నిజాం రాజ్యపు ప్రమాణాలకు ఇది ఆశ్చర్యకర సంఖ్య! ప్రజల నుంచి లభించిన ఈ ఉత్సాహాన్ని ప్రోత్సాహాన్ని చూచిన నిర్వాహకులు 9 సెప్టెంబర్న సర్వసభ్య సభ జరిపి నియమావళిని రూపొందించడం కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరగాలని నిశ్చయించారు. నిర్వాహకుల ఈ నిశ్చయం మాత్రమే నిజామును నిద్రీహీనం చేసింది. అతడు ఉలికిపడ్డాడు. ప్రజలు తనను ముట్టిస్తున్నట్లు కలలు గన్నాడు. తను పట్టుకున్న సింహాసనాన్ని గుంజుకుపోతున్నట్లు కలవరించాడు. ఏడు తరాల ఆసిఫాహీ వంశం అంతరిస్తున్నట్లు ఆరాటపడ్డాడు. నిజాం రాజు తొమ్మిదిన కావలసిన సభను నిషేదిస్తూ రెండు రోజుల ముందు 7-9-1368 ఫర్మానాను జారీ చేశారు. అందులో చంపిన కారణాలు ఏమంటే 1.పైకి ప్రజా సంస్థగా కనిపించినా ఇతి మత విద్వేషం చెలరేపటానికి ఏర్పడుతన్న పార్టీ. 2.వేషానికి సౌమ్యంగా కనిపించినా ఇది ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్రోహం ప్రేరేపించే పార్టీ 3.ఈ పార్టీ తన ఉనికిని కాపాడుకోవడానికి 'కాంగ్రెస్' అనే పేరును వాడుకోవాలనుకుంటున్నది. పుట్టని కాంగ్రెస్ను నిషేదించిన వారానికి గాంధీజీ 'హరిజన్' పత్రికలో ఇలా వ్రాశారు. 'సర్ అక్బర్ హైదరీ విద్యావేత్త, తాత్వికుడు పుట్టని సంస్థను ఖండించే ప్రకటనకు అతడు కారకుడు కావడం విచారం. మత రీత్య ఒక ప్రజ అత్యధికంగా ఉన్న రాజ్యంలో మత తత్వం అంటే అర్థం ఏమిటి? సర్ అక్బర్ హైదరీ ఆనాటి నిజాం రాజ్యపు ప్రధాని జనరల్ బాడి సమావేశపు తేదీ మాత్రమే నిర్ణయించగా ఏర్పడనున్న సంస్థను నిషేదించడం నిర్వాహకులకు, సంస్థకు,ప్రజలకు అవమానం అనిపించింది. తాత్కాలికం



కమిటీ వారు కరుణించ వలసిందని ప్రభువు వారికి అనేక విన్నపాలు చేశారు. కాని, వీరి శంఖం నిజాం చెవిటికి వినిపించనే లేదు. తాత్కాలిక కమిటీ సభ్యుల్లో ఒకరయిన మందుముల నరసింహారావు స్వయంగా ప్రభుత్వంతో మంతనాలు జరిపారు. వారి మిత్రుడు అలియావర్ జంగ్ ఖాన్ అప్పటి ప్రభుత్వ సెక్రెటరీ ఉభయులకు ఎడతెగని చర్చలు జరిగాయి. ఒక దశలో సంస్థ పేరును 'కాంగ్రెస్' తొలగించడానికి సహితం నిర్వాహకులు అంగీకరించారు. బాధ్యతాయుత ప్రభుత్వ నినాదం వదులోకోవాలని ప్రభుత్వం పట్టు పట్టింది. కాంగ్రెస్ వారు అంగీకరించలేదు. ప్రభుత్వం నిషేధం తొలగించలేదు. చర్చలు విఫలం అయినాయి. కాంగ్రెస్ వారు ప్రభుత్వపు దమన నీతిని ఎదిరించడానికి నిర్ణయించారు. ఒక నెల తరువాత ప్రొవిజనల్ కమిటీని రద్దు చేసి ఆప్షన్ కమిటీ ఏర్పరచారు. కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని సత్యగ్రహం ద్వారా ఎదిరించాలని నిర్ణయించారు. తొలి బృందంలో 1 రావి నారాయణ రెడ్డి, 2.బూర్గుల రామకృష్ణారావు 3.కాశీనాథరావు వైద్య 4.జనర్ధనరావు దేశాయ్ 5.రాజుల్ హసన్ తిరంజీ 6.రామకృష్ణ ధూత్ 7.గోవిందరావు నానల్‌కు పంపడానికి నిశ్చయించారు. వయోవృద్ధుడు గోవిందరావు నానల్‌ను తొలి కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. చివరి నిముషంలో కుటుంబ కారణాల వల్ల సి.రాజుల్ హసన్ తిరంజీ విరమించుకున్నారు. 24 అక్టోబర్ 1938లో గోవిందరావు నానల్ నాయకత్వాన అయిదుగురు సత్యగ్రహుల బృందం వేల మంది ప్రజల ఎదుట అరెస్టయింది. రామానంద తీర్థ డిక్టేటర్‌గా మరొక బృందం సత్యాగ్రహం చేసింది. ఈ బృందంలో వందల మంది పాల్గొన్నారు. త్రివర్ణ పతకాలు రెపరెపలాడగా వందేమాతరం నినాదాలు ప్రతిధ్వనించగా అశేష ప్రజానీకం ముందు సత్యగ్రహులు అరెస్టయ్యారు. 'యువకులారా! నిరంకుశత్వాన్ని దిరించడం భగవదారాధనతో సమానం. ఈ జ్వాలను ఆరనివ్వద్దు మేము తరలినంత మాత్రాన ఈ పని ఆగరాదు అని రామనంద తీర్థ ఆవేశపూరితమైన ఉపన్యాసం ఇచ్చారు. ఇది నిప్పు రవ్వలా పని చేసింది. జనం చేసిన వందేమాతరం నినాదంతో దిక్కులు పిక్కటిల్లాయి. నిజాం పోలీసు, తొలిసారి ప్రజా సందోహం మీద విరుచుకు పడింది. స్టేట్ కాంగ్రెస్ నిషేదం విషయంలో మహాత్మునికి అక్బర్ హైదరికి సుదీర్ఘం అయిన పత్ర వ్యవహారం జరిగింది. కాంగ్రెస్ మీద నిషేదం తొలగలేదు. కాని కాంగ్రెస్ సత్యగ్రహులను 10 ఏప్రిల్ 1939లో బేషరతుగా విడుదల చేయడం జరిగింది. ఇది నిజాం రాజ్యంలో తొలి రాజకీయ పోరాటం. భారత స్వాతంత్ర్య పోరాట ప్రభాకరుని కాంతిని అరచేతితో అడ్డడానికి ప్రయతినంచిన నిజాం ముష్కరుని ప్రయత్నం ఫలించలేదు. బ్రిటిషిండియాలోని ప్రముఖ రాష్ట్రాలోల ప్రభుత్వం చేస్తున్న కాంగ్రెస్ పేర హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఏర్పడడానికి జన్మ జన్మల బూజు, నిజాం రాజు సహించలేక పోయాడు. 1937-38 భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో కూడా ప్రభావాత్మకం అయిన సంవత్సరాలు.

కొలనుపాక కుమారస్వామి,
వరంగల్
మొబైల్: 9963720669

## గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో కుట్టు మిషన్ వితరణ




**వాస్తవ నేస్తం,వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి గారి అద్వర్యంలో ఆదివారం పెళ్ళి రోజు జరుపుకుంటున్న పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లయన్ డాక్టర్ చంద్రకళ గార్ల దంపతులు పెళ్ళి రోజు సందర్భంగా వైరా కి చెందిన జానీమియా కు కుట్టు మిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, ఎనమద్ది శ్రీను, గోపి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## ఎన్సీసీ విద్యార్థులకు ఏ సర్టిఫికెట్ పరీక్ష




**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో ఎన్సీసీ విద్యార్థులకు ఆదివారం ఎన్సీసీ ఏ సర్టిఫికెట్ పరీక్ష నిర్వహించారు. ఉదయం రాత పరీక్ష, మధ్యాహ్నం ప్రాక్టికల్ పరీక్ష జరిపారు. ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల నుండి 50 మంది క్యాడెట్లు, జడ్పీ హైస్కూల్ సోనాల నుండి 27 మంది క్యాడెట్లు పరీక్షకు హాజరైనట్టు ఎన్సీసీ ఆఫీసర్ అన్వర్ తెలిపారు. ఏ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ, పాలిటెక్నిక్, రెసిడెన్షియల్, పోలీస్, ఆర్మీలో ఉపయోగముందని ఎన్సీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అధికారులు ధర్మేందర్ సింగ్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ
## - ఇద్దరికీ తీవ్ర గాయాలు



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం నుండి బజార్హత్నూర్ వెళ్లే రోడ్డుపై ఎస్బిఐ బ్యాంక్ దగ్గర్లో ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తుల్లో ఒకరు బజార్హత్నూర్ మండలం వర్తమన్నూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. క్షతగాత్రులను చికిత్స కోసం రిమ్స్ కు తరలించారు.

## పాలకవర్గ సభ్యులకు సన్మానం



**వాస్తవ నేస్తం,కోటగిరి(పోతంగల్):** పోతంగల్ మండలం కల్లూరు గ్రామాలలో పాలక వర్గ సభ్యులతో పాటు సిబ్బందిని పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వోలె లక్ష్మి లింగప్ప మాట్లాడుతూ... ఈ నెల 31 వ తేదీన తమ పాలక వర్గ పదవి కాలం ముగియడంతో పాలక వర్గ సభ్యులతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించామని అన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించామని ఇంకా ముందు కూడా పదవిలో ఉన్న లేకున్నా ప్రజల కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్ల మోహన్, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్,వార్డ్ మెంబెర్స్ రిజ్వానా బేగం, గంగామణి, భూదేవ్వ, సునీత, స్వప్న, సుజాత, సాయిలు, సంజయ్ కుమార్, బ్రాహ్మరెడ్డి, రమణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2009-10 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు అందరూ పాఠశాలలో కలిసి ఆత్మీయంగా ఆత్మీయంగా పలకరించుకుని, ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి గురువులకు ఘనంగా సంబంధించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. తమతో పాటు చదువుకుని ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడినటువంటి తోటి విద్యార్థులకు సన్మానించి వారి యొక్క అనుభవాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, రమేష్, గణేష్, రాములు,రాజ ప్రసాద్ గౌడ్, రామ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో విజయం సాధిస్తా
# - మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్



**వాస్తవ నేస్తం,వైరా:** ఖమ్మం పార్లమెంటరీ వైరా నియోజకవర్గ సమావేశం ఫిబ్రవరి 4 న వైరా లో నిర్వహించడం జరుగుతుందని వైరా మాజీ శాసనసభ్యులు, వైరా నియోజకవర్గ బిఆర్ ఎస్ ఇంచార్జ్ బాణోత్ మదన్ లాల్ అన్నారు. ఆదివారం వైరా అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న మిట్టపల్లి ఫంక్షన్ హాల్లో వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు పెట్టాలని బీఆర్ యస్ పార్టీ ఆదేశాలు ఈ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటరీ వైరా నియోజకవర్గ సమావేశం ఫిబ్రవరి 4న వైరా లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర అగ్రనేతలతో పాటు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారధి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు పలువురు అగ్రనేతలు జిల్లా నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు శాసనసభ ఎన్నికల్లో జరిగిన నష్టాన్ని రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో పుడ్చుకంటామని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరు పోటీ చేసిన వారి గెలుపులో వైరా నియోజకవర్గ నుంచి భారీ మెజార్టీని గెలిపిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా నేను బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి కష్టాల్లో పాలు పంచుకుంటుందని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా కార్యకర్తల ముందుకు సాగాలని అధైర్య పడవద్దని ధైర్యంగా పోరాటం చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఐదు మండలల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్సంభవన సభా మండపానికి
# రూ.10 లక్షలు మంజూరు చేసిన జడ్పీ చైర్మన్

వాస్తవ నేస్తం,అదిలాబాద్: ఇచ్చోడ మండల కేంద్రంలోని విఠల్ రుక్మాయి దేవాలయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న సత్సంగ్ భవన్ సభ మండపానికి జడ్పీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్టు జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ తెలిపారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని విఠల్ రుక్మాయి దేవాలయంలో సత్సంగ్ కార్యక్రమానికి హాజరైన ఆయన ఈ సందర్భంగా వైష్ణవ సంత్ సదన్ నారాయణ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం నారాయణ మహారాజ్ మండల కేంద్రంలోని విఠల్ రుక్మాయి దేవాలయంలో సత్యం కార్యక్రమం నిర్వహిస్తుండడం చాలా గర్వించదగ్గ విషయమని నేటి కాలంలో ఎందరో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని మంచి వారి కంటే చెడు చేసేవాళ్లే ఎక్కువ అవుతున్నారని అటువంటి వారిని మంచి సన్మార్గంలో నడిపిస్తూ మంచి ఆలోచనలు ఇస్తూ దేవుడంటే ఏంటిది భక్తి అంటే ఏంటిది దైవభక్తిలో ఉన్న శక్తి ఏంటిది తన యొక్క భక్తి కీర్తనల ద్వారా సమ సమాజానికి సనాతన ధర్మంపై అవగాహన కల్పిస్తూ సన్మార్గంలో నడిపిస్తున్న గొప్ప వ్యక్తి నారాయణ మహారాజు అని అన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్ధంగా కలియుగంలో ఏది అయితే నడుస్తుందో ఆ విషయాన్ని సమాజానికి తెలియజేస్తున్న గొప్ప వ్యక్తి నారాయణ్ మహారాజ్ అని అన్నారు. ఈ సందర్భంగా నారాయణ మహారాజు మాట్లాడుతూ.. పలువురు దాతలు ఈ సభ మండపా నిర్మాణానికి విరాళాలు ఇస్తున్న దాతలకు వారు వారి కుటుంబ సభ్యులు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో మరింత సమృద్ధితో వారు అభివృద్ధి చెందాలని భగవంతుని ఆశీస్సులు వారిపై ఉండాలని నారాయణ మహారాజ్ జనార్ జనార్ధన్ రాథోడ్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హరి భక్త పారాయణ భక్తులు, మహిళా భక్తులు హాజరయ్యారు, అనంతరం ఆలయంలో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు బాలాజీ, నాందేవ్, సేనాధిపతి కేంద్రీ మౌళి, తదితరులు పాల్గొన్నారు.



# నవ్వుల నదిలో పువ్వుల పడవ..?



జీవితంలోని
సుఖదుఃఖాలకు
సుడిగుండాలకు
మూలకారణం
నీ అడుగులే...

నీ అడుగుల
ఆకలి తీరేదెప్పుడు..?
నీ ఆలోచనల
ఆక్రందనలు
ఆగేదెప్పుడు..?

నీ ఆశల
ఆవేశం ఆరేదెప్పుడు..?
నీ జీవితం
నవ్వుల నదిలో పువ్వుల
పడవలా మారేదెప్పుడు..?

లోకం కళ్యాణమే
నీ ఆశయమైనప్పుడు...
నీ అడుగులే అరుణోదయకిరణాలైనప్పుడు..

రచన:
"కవిరత్న"
"సహస్రకవి"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
చరవాణి...9110784502

## ఉచిత వైద్య శిబిరం..

**వాస్తవ నేస్తం,కోటగిరి(పోతంగల్):** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో స్వామి వివేకానంద యూత్, చిత్తరి వీరయ్య వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ కు చెందిన చైతన్య హాస్పిటల్ డాక్టర్ చిదురా నవీన్ పిల్లల వైద్య నిపుణులుతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. పిల్లలు వైరల్ ఫీవర్ వ్యాధులు వ్యాపించకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరంనికి సహకరించిన శ్రీ వివేకానంద యూత్, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, చిత్తరి వంశీ, సీతాలే మోహన్,రమేష్ గౌడ్, లక్ష్మణ్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జాంసాగర్ కాలువను పరిశీలించిన
## మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



**వాస్తవ నేస్తం,కోటగిరి:** నిజాంసాగర్ డి28/1 కాలువను పోతంగల్ చెక్పోస్ట్ నుండి సుంకిని వరకు ఉన్న కాలువను కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని సకాలంలో నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. మిషనరీల ద్వారా కాలువలోని చెత్తను తొలగిస్తామని అందుకే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల కోసం లక్షల ఖర్చు ఖర్చు చేస్తున్నామని అలాంటిది రైతుల కోసం ఖర్చు చేస్తే మంచిదేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వెంట పోతంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్, గంగాధర్ దేశాయి, కొత్తపల్లి విండో చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్, ప్రతాప్ సింగ్, హనుమంతు, తదితరులు ఉన్నారు.

http://vaasthavanestham.com

# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## ఆర్ఎంపీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన ఆర్ఎంపీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ఆర్ఎంపీల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి అసోసియేషన్ సభ్యులు గజానంద్, శంకర్, రమేష్, భోజన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ అందజేత



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధ్యక్షుడు పెదనాటి వెంకటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య లు అన్నారు. ఆదివారం హైదరాబాదులో కమ్మవారి సేవా సంఘాల సమైక్య ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్రంలోని నిరుపేద పిల్లలకు ఉన్నత చదువులకై స్కాలర్ షిప్ చెక్కులను రాష్ట్ర అధ్యక్షులు శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ చేతుల మీదుగా అందజేశారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి సురేష్, పోటు రంగారావులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన చిన్నారులను సన్మానించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** శ్రీ త్యాగరాయ గానసభ కళ మందిరం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, ఇమాయం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్ ఈవెంట్-10 వారి రంజని (రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ), ఎ.టీ.శంకర్ రమన్ (ఇమాయం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్ మేనేజింగ్ డైరెక్టర్) ఆధ్వర్యంలో జరిగిన రాగనిత్య అవార్డ్స్-2024 మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్ కార్యక్రమానికి నేడు ముఖ్యఅతిథిగా హాజరైన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, చంద్రమౌళి నేతలురి (ప్రిన్సిపల్ కేంద్రీయ విద్యాలయ, భువనగిరి), శంకర్ రమిషెట్టి (ప్రిన్సిపల్ కేంద్రీయ విద్యాలయ, బేగంపేట్), హేమ ప్రసాద్ సిరిగినీడి (మేనేజింగ్ డైరెక్టర్ ధరణి కమ్యూనికేషన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ ని కార్యనిర్వహకులు శాలువాతో సన్మానించి మెమెంటో బహూకరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలలో చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం కూచిపూడి నృత్యలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. అనంతరం కార్యక్రమ నిర్వాహకులను ముఖ్య అతిథులను, ప్రతిభ కనబరిచిన చిన్నారులను ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శాలువాతో సన్మానించి మెమెంటోలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ కృష్ణ (యాంకర్) గా, బి.స్.చక్రవర్తి (సప్త స్వర్ణ మ్యూజికల్ (ప్రెసిడెంట్), విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేస్తాం - ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జయభేరి ఎన్ క్లేవ్ నందు 75 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి నేడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

### సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ సూపరింటెండెంట్ కౌటికే సంజయ్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** సంగెం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ సూపరింటెండెంట్ కౌటికే సంజయ్ అన్నారు. సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరై నిరుపేదలకు అన్నదానం చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 149 వారాల నుండి నిరుపేదలకు అన్నదానం నిర్వహించడం ట్రస్ట్ అధ్యక్షుడు, న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం సేవ గుణానికి నిదర్శనం అన్నారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, సలీమ్, శుభాష్, రాజయ్య, అంబయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వందే భారతం గణతంత్ర దినోత్సవం వేడుకల్లో కాత్లే శ్రీధర్ బృందం



వాస్తవ నేస్తం,ఇచ్చోడ: ఢిల్లీలో ఈ నెల 1 నుండి 27 వ తేదీ వరకు నిర్వహించిన వందే భారతం గణతంత్ర వేడుకలలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వివిధ సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శించారు. ఇట్టి సంస్కృతి కార్యక్రమాల్లో మండలంలోని దుబార్ పెట్ గ్రామానికి చెందిన ప్రముఖ ఆదివాసి కళాకారుడు, ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం పాల్గొని సత్తా చాటారు. ఈ సందర్భంగా కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ... పల్లెలకు పరిమితమైన ఆదివాసి కళలను దేశ రాజధానిలో దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముందు ప్రదర్శించడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కళాకరినిలు అక్షయ, ప్రవళిక, భీంబాయి, స్రవంతి, నందిని, భవాని, సిందుజ, మౌనిక, గంగోత్రి, పల్లవి, దివ్య, అను, సంతోషి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# కదిలొచ్చిన మానవత్వం..కళ్ళల్లో వెలుగులు నింపిన దాతృత్వం

## వైరా లయన్స్ కంటి హాస్పటల్ కు ఇంటర్నేషనల్ గుర్తింపు

## వైరా లయన్స్ ఐ హాస్పిటల్ లో నిరుపేదలకు కంటి సేవలు






**వాస్తవ నేస్తం,వైరా:** వైరా లయన్స్ ఐ హస్పటల్ పేదలకు అభాగ్యులకు అండగా ఉంటూ ఎంతోమందికి కంటి వెలుగులు ప్రసాదించిన లయన్స్ ఐ హాస్పిటల్ సేవలుకు లయన్స్ ఇంటర్నేషనల్ లో గుర్తింపు లభించిందని లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ 2007లో ఆరంభమైంది. కుతుంబాక కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మణుగూరు క్లబ్ వారి సౌజన్యంతో మొదలైన లయన్స్ క్లబ్ వైరా సభ్యుల సహకారంతో లయన్స్ ఐ హాస్పటల్ నిరుపేదలకు అండగా ఉంటూ కంటి సేవలను గత 15 సంవత్సరాలుగా అందిస్తోంది. గతంలో కాకినాడ వారి సహకారంతో పది నుంచి 14,000 వరకు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. 201%ా% వైరా లయన్స్ ఐ కేర్ విజన్ సెంటర్ ఆరంభించి వైద్యానికి సంబంధించిన సేవలు ప్రారంభించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కాకినాడకు రాకపోకలు ఆపరేషన్లు నిర్వహించడం కష్టంగా ఉండేది. మొదట్లో ఒక అద్దె భవనంలో కంటి సేవలను అందించారు ఆ తర్వాత క్రమంలో వైరాలోనే కంటికి సంబంధించిన పూర్తి వైద్య సేవలు అందించాలని నిర్ణయించారు. 2016లో లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తల్లిదండ్రులైన కాపా గోపాలరావు ఆదిలక్ష్మి దంపతుల ఉచిత స్థలంను కంటి హాస్పటల్ కు ఇచ్చి వారి దాతృత్వం చాటుకున్నారు. 2018 ఆనాటి గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభించారు. 200 క్రట్యాక్ట్ నిర్వహిస్తూ ఉన్నారు.

**పేషెంట్లకు ఉచిత వాహన సౌకర్యం..**

లయన్స్ విద్యానగర్ లో ఉన్న హాస్పిటల్ కు పేషెంట్లకు వైరా బస్టాండ్ నుండి హాస్పిటల్ వరకు ఉచిత వెహికల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. కంటి హాస్పిటల్ చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సీనియర్ ఆప్టోమెట్రిఇస్ట్ ఉండ్రు శ్యాంబాబు, డాక్టర్ శ్రీధర్ గౌడ్ కృష్ణ చైతన్య అయేషా ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని మా కంటి హాస్పటల్ నందు అడ్వాన్స్ ఫ్యాకో మిషన్ లేజర్ ద్వారా కంటి శుక్లాలు ఆపరేషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. కోయకుండా



టెరిజియమ్ ఆపరేషన్ అత్యాధునిక మరల రాకుండా గ్రాఫ్ట్ ద్వారా పద్ధతిలో చేస్తున్నామని కంటి ఆపరేషన్ తర్వాత వచ్చే పొర పిసిఓను లేజర్ ద్వారా తొలగిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేకించి పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉన్న లయన్స్ క్లబ్బుల సహకారంతో పరీక్షలు నిర్వహించి పేషెంట్స్ కూడా వైరా ఐ హాస్పటల్ పంపిస్తున్నారని మురళీకృష్ణ తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు డయాబెటిక్ రేటినోపతి నిర్ధారణ రీతిన చెకప్ కూడా చేస్తారని మా కంటి హాస్పిటల్ నందు అనుభవజ్ఞులు అయిన డాక్టర్ బృందంచే సంపూర్ణ కంటి వైద్యం లభిస్తుందని అన్నారు. అనేక గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నామని అవసరమైన వారికి వైరా కంటి ఆస్పత్రిలో ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నుండి అనేక గ్రామలనుండి మా హాస్పటల్ కు పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు ఉచితంగా కంటి అద్దాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో గత 15 సంవత్సరాలుగా హాస్పిటల్ నందు నిరంతర సేవలు అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ కు ఎల్సిఎఫ్ సపోర్టు ఉంటే కార్పొరేట్ స్థాయిలో సేవలందించి రెటినోపతి అడ్వాన్స్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్రమంలో నిరుపేదలకు అండగా అనేకమందికి వెలుగులు నింపిన వారి ద్రాతృత్యం అతి తక్కువ ఫీజుతో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్న లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ కు అరుదైన అవకాశం లభించింది. జనవరి 27 28 ముంబై నగరంలో గివ్ కంక్లేవ్ లో వైరా లయన్స్ కంటి ఆసుపత్రి స్టాల్ ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా ఎల్సిఒఐ ఒక సామాజిక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 49 కార్పొరేట్ల సహకారంతో 150 లయన్స్ పర్మినెంట్ ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నారు. ముంబైలో అందులో భాగంగా జిల్లాలో ఉన్న పర్మినెంట్ ప్రాజెక్ట్ అయిన లయన్స్ ఐ హాస్పిటల్ కు అరుదైన అవకాశం లభించటంతో స్టాల్ ఏర్పాటుకు అనుమతి లభించడం ఈ రకంగా ఇంటర్నేషనల్ స్థాయిలో హాస్పిటల్ గుర్తింపురావడం పట్ల వైస్ డిస్టిక్ గవర్నర్ 2 లయన్ నంబూరు మధుసూదన్ రావు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ గౌడ్, లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి, నూకల ప్రసాద రావు నూకల శ్రీనివాసరావు, రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని దుర్గ ప్రసాద్, పుప్పాల అనంతరామయ్య, కొల్లా రాంబాబు, రంగా సత్యనారాయణ, శ్రీధర్, పులి కృష్ణార్జున రావ్, కొత్తా వెంకటేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్, మిట్టపల్లి సత్యంబాబు, వజనేపల్లి చక్రవర్తి, ఏపూరి రాజారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, గ్రేట్ విజన్ అధ్యక్షులు వుండ్రు వరలక్ష్మి, కొరకొప్పుల దివ్య, ఎఫ్.డబ్ల్యూ.సి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి, తదితరులు, అభినందనలు తెలియజేశారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, RNI NO: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com